ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 15-11-2025 పేజీలు : 15

## రైతులను ఇబ్బంది పెడితే
# సహించేది లేదు..



6 లో..

# మొదలైన చలి



వరంగల్, నవంబర్ 14 :
జిల్లాలో చలి మొదలైంది.. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం వేళలో ఈదురుగాలులు, మంచు కురుస్తోంది. రాజన్న జిల్లాలో శుక్రవారం ఉదయం వరకు సరాసరి కనిష్ఠ ఉష్ణోగ్రత9.1 డిగ్రీలు, గరిష్ట ఉష్ణోగ్రత 32.4 డిగ్రీలుగా నమోదయింది. డిసెంబర్ మాసంలో చలి తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. ఈసారి నవంబరులోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉదయం 9.30 గంటల వరకు కూడా చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో జనాలు రోడ్లమీదికి రావడం లేదు. సాయంత్ర కూడా చలి తీవ్రతకు రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. చలి మంటలతో గ్రామాల్లో సేద తీరుతున్నారు. చల్లని గాలులకు పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. అప్రమత్తంగా ఉండాలంటూ వైద్యులు హెచ్చరిస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాలకు కూరగాయలు, పాలు తీసుకువచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు
# ఏర్పాటు చేయాలి..

నవంబర్ 27న జనగామలో జరిగే హమాలీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ఆల్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్



ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 13
జనగామ: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు.

మిగతా 15లో...

## మంజూరు అయిన ప్రతీ
# ఇల్లు నిర్మాణం కావాలి

- అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

5 లో..



# నవ భారతానికి పునాదులు వేసింది నెహ్రూ

## ఈ.వి. శ్రీనివాస్ రావు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):** హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజాస్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయింది.నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి రావడం జరిగింది.పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణి విధానాన్ని అమలు చేసారు.దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేము.భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబడింది.నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. అయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి టి డబ్ల్యూ జెఎఫ్ ఆర్థిక చేయూత



**పరకాల, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులమలు దుర్భేద జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసా లభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడెలి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు రవికుమార్, సహాయ కార్యదర్శి దొమ్మటి అంబేద్కర్,బొల్లెపెల్లి రాజు ,చుక్క సతీష్ ,బలి విజయ్,సిలివేరు రాజు,సిలువేరు మనోహర్, కోడెపాక దేవేందర్, ఒదెల శివకుమార్, జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 16న గోపా కార్తిక భోజనాల గౌడ కులస్తులు తరలి రావాలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):** హన్మకొండ నయీమ్ నగర్ బీసీ కార్యాలయంలో గోపా హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు డా. చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ ఈ నేల 16వ, తేది ఆదివారం ఖిలో వరంగల్ మధ్యకోట చిల్డ్రన్ పార్క్ లో 23వ, గోపా కార్తిక వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఈ కార్యక్రమనికి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపుని చ్చారు. వనభోజనాలు కార్యక్రమంలో పిల్లల కు, పెద్దలకు ఆటలు, పాటలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర దేవదాయ, అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటున్నారు. కావున గౌడ ఉద్యోగస్తులు, గౌడ సంఘం నాయకులు, గోపా సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సఖ్యలో హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ రోజు కార్యక్రమంలో గోపా జిల్లా నాయకులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, గునిగంటి రమేష్, నాల్లమ్ ఆనంద్ గౌడ్, పెరుమాండ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత నలుగురు వ్యక్తులు రిమాండ్




**భీమదేవరపల్లి: నవంబర్ 14,(ప్రజాజ్యోతి)** పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పట్టుకున్న ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ శివారులో చోటుచేసుకుంది. వంగర ఎస్ఐ దివ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీసులను చూసి పారిపోతున్న వ్యక్తులు ఇల్లందుల నిఖిల్ జూపాక గ్రామం, కలిపాక శ్రీనివాస్ హుజురాబాద్ టౌన్, పచ్చిమట్ల సాయినాథ్ హుజురాబాద్ టౌన్, బండ అజయ్ పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన వీరందరూ హుజురాబాద్ మండలానికి చెందినవ్యక్తులను పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 750 గ్రాముల ఎండు గంజాయి ,నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకొని వంగర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు వచ్చినట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న వంగర ఎస్సై దివ్యను ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ అభినందించారు.

# ముల్కనూర్ ఎస్ఆర్కె పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




**భీమదేవరపల్లి: నవంబర్ 14 , (ప్రజా జ్యోతి)** మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కె పాఠశాలలో శుక్రవారం నాడు నవంబర్ 14 నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సందడి, విద్యార్థుల ఉత్సాహం కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యాలు, పాటలు, స్కిట్స్ ప్రదర్శించి అందరినీ అలరించారు. పలువురు విద్యార్థుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసలు కురిపించారు. పాఠశాల యాజమాన్యం బాలల దినోత్సవాన్ని వినూత్నంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాగశాలను పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్



**పరకాల, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):** శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో ఈ నెల 17న (సోమవారం) మహా రుద్ర యాగం నిర్వహించబోయే యాగశాలను వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సందర్శించి మహా రుద్ర యాగం రోజు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపినారు. వారితో పాటు పరకాల ఏసిపి సతీష్ బాబు, పరకాల సీఐ క్రాంతి కుమార్, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్ర యాగ కమిటీ చైర్మన్ ఎర్ర లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పావుశెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపు ప్రజా పాలనకు నిదర్శనం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, నవంబర్ 14, (ప్రజా జ్యోతి):**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాణసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు డా .మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్ , మార్క రఘుపతి గౌడ్, సదానందం గౌడ్, పోరండ్ల సంతోష్, మడికొండ సంపత్ కుమార్, మంద నాగరాజు, రఘు నారాయణ, దార్న వేణుగోపాల్, బొమ్మ కంటి చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రంలో బాలల దినోత్సవం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,(ప్రజా జ్యోతి):**
లేట్ బోగవెల్లి రాజేశ్వర్ రావు ట్రస్ట్ రెడ్ క్రాస్ సొసైటీ బాలల సంరక్షణ కేంద్రం టీచర్స్ కాలనీలో శుక్రవారం రోజున బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు మరియు సుబేదారి యస్ ఐ పాల్గొని నెహ్రూ చిత్రపటాన్ని పూలమా వేసి పిల్లలతో కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించి బాలల దినోత్సవాన్ని నిర్వహించారుఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, సుబేదారి యస్. ఐ మహేందర్ రెడ్డి, డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. మౌనిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి మండల నూతన తహసీల్దార్‌కు సన్మానం

### కారోబార్ సంఘ నాయకులు



**హసన్‌పర్తి, నవంబర్-14(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్ ని గ్రామపంచాయతీ కారోబార్%-%ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీలలో కారోబార్ విభాగం ఎదుర్కొంటున్న సమస్యలు, సిబ్బందికి సంబంధించిన అంశాలను నేతలు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, పానుగంటి రజిత, గంట కిరణ్‌కుమార్, సూపర్వైజర్ రమేష్, రాజు, చుంచు శ్రీనివాస్, దేవిక, గౌను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

## ప్రారంభించిన మహ్మద్ అజీజ్ ఖాన్



**హనుమకొండ 14 నవంబర్ (ప్రజాజ్యోతి)**
శుక్రవారం హనుమకొండ జిల్లా గ్రంథాలయ నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మహ్మద్ అజీజ్ ఖాన్ ,అధ్యక్షులు జిల్లా గ్రంథాలయం సంస్థ హనుమకొండ ప్రారంభించడం జరిగింది. అనంతరము మాట్లాడుతూ ..58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవము యొక్క ముఖ్య ఉద్దేశాన్ని, మరియు జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజుని బాలల దినోత్సవంగా జరుపు కోవడం జరుగుతుందని, అలానే ఎస్. ఆర్ రంగనాథన్ భారతదేశంలోని గ్రంథాలయలకు చేసినటువంటి కృషిని గ్రంథ పాఠకులకు వివరించడం జరిగినది, అదే విధంగా చైర్మన్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ లో హనుమకొండ జిల్లా గ్రంథాలయం, గ్రంథ పాఠకులకు, చదువరులకు, ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నటువంటి నిరుద్యోగులకు, అన్ని రకాల వసతులు, పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు, ఆన్ డిమాండ్ బుక్స్, ఉచిత వైఫై, కంప్యూటర్ సెక్షన్, ఐదు రూపాయల భోజనం, అదే విధంగా త్వరలో లేడీస్ కి రీడింగ్ హాల్, ఆడిటోరియం , దివ్యాంగులకు ప్రత్యేక సెక్షన్ వంటి సౌకర్యాలు కూడా మును ముందు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రావలసి ఉండగా కొన్ని అనివార్య కారణముల వలన హాజరు కాలేక పోయారు ఐనా కూడ ఎమ్మెల్యే,అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ ఫోన్ ద్వారా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కె శశిజా దేవి ఈ, కార్పొరేటర్ తోట వెంకన్న , నెక్కొండ కవిత – కిషన్, మానస–రాంప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బిన్నీ లక్ష్మణ్, హనుమకొండ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు బొమ్మతి విక్రమ్ , తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సృజన్ కాంత్ , గ్రంథాలయ సిబ్బంది గ్రేడ్ -%శ్రీశ్రీ% లైబ్రేరియన్ %జష్త్ర%. మల్హార్ గారు, గ్రేడ్ -%శ్రీశ్రీశ్రీ% లైబ్రేరియన్ పురుషోత్తం రాజు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ , రికార్డు అసిస్టెంట్ మమత , ఇంటర్నెట్ సెక్షన్ నిర్వాహకులు రాజేష్ , గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పబ్లిక్ గార్డెన్ మినీసారస్ మేళా ప్రారంభం

### డీఆర్డీఏ-నాబార్డు మహిళా సంఘాలచే తయారుచేసిన వస్తు ఉత్పత్తుల ప్రదర్శన

### స్టాల్స్ ను ప్రారంభించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ 14 నవంబర్ (ప్రజాజ్యోతి)**
హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ , నాబార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ సరస్ ఫెయిర్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ప్రారంభించారు. జిల్లా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన చేనేత, హస్తకళలు, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల మినీ సరస్ ఫెయిర్–2025 ను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు తయారుచేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శన, అమ్మకాల కోసం ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. స్టాళ్లను పరిశీలించి ప్రదర్శన, విక్రయించే వస్తువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన 62 ఉత్పత్తులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు 40 స్టాల్స్ ను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ డిఆర్డిఓ మేనశ్రీను కలెక్టర్ కు వివరించారు. సేంద్రియ ఉత్పత్తులు, పిండి వంటలు, మిల్లెట్ ఉత్పత్తులు, రెడీమేడ్ గార్మెంట్స్, చేనేత ఉత్పత్తులు, తదితర స్టాళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.మినీ సరస్ ఫెయిర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శాలువాతో సన్మానించారు.మినీ సరస్ ఫెయిర్ ను ఈ నెల 14 నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని, హనుమకొండ, వరంగల్,జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన 62 ఉత్పత్తులను స్టాల్స్ లో ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, మెప్మా పీడీ జోనా, నాబార్డ్ ఏజీఎంలు చంద్రశేఖర్, చైతన్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, అడిషనల్ డిఆర్డిఓ సెర్ప్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ డిపిఎంలు, ఏపీఎంలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు ఘన సన్మానం



**హనుమకొండ 14 నవంబర్ (ప్రజాజ్యోతి)**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా 99వ డివిజన్ వెంగళరావు నగర్ పరిధిలోని జవహర్ నగర్ బస్తీ 210, 211, 212, 213, 214, 215, 216 బూత్‌లలో గతం కంటే ఎక్కువ మెజారిటీ సాధించడంతో పాటు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన సందర్భంగా, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం శ్రీ బట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ , కోమటిరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి, వివేక్ సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆరంభం



**హసన్‌పర్తి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** కిట్స్ వరంగల్ కళాశాలలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భవ్యంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను విపులంగా వివరించారు.కళాశాల రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి మాట్లాడుతూ "పుస్తకాలే నిజమైన జ్ఞాననిధులు. విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని వినియోగించుకుంటూ తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలి. వ్యక్తి వికాసానికి, సమాజ అభివృద్ధికి గ్రంథాలయాలు కీలకం" అని పేర్కొన్నారు. పఠన సంస్కృతి పెంపొందించడమే గ్రంథాలయ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.డీన్ అకాడమిక్ డాక్టర్ కె. వేణుమాధవ్ మాట్లాడుతూ ఈ యుగంలో సమాచార సేకరణకు గ్రంథాలయాలు అతి ముఖ్యమైన వనరులని పేర్కొన్నారు. పుస్తకాలతో పాటు డిజిటల్ వనరులను వినియోగించి విద్యార్థులు సమగ్ర అభ్యాసం సాధించాలన్నారు.గ్రంథాలయ అధికారి డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ "వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శనలు, పఠన పోటీలు, వ్యాసరచన, క్విజ్ పోటీలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నాం. విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించడం మా లక్ష్యం" అని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో పుస్తకాల విలువను గుర్తు చేస్తూ గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడమే ఈ వారోత్సవాల ఉద్దేశమని అన్నారు. అనంతరం గ్రంథాలయ సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ ఎం. వీరారెడ్డి, డాక్టర్ వి. రాజగోపాల్, డాక్టర్ ఎం. శ్రీలత, డాక్టర్ సి. వెంకటేష్, డాక్టర్ యు. శ్రీనివాస్ బాలరాజు, గ్రంథాలయ కమిటీ సభ్యులు, గ్రంథాలయ సిబ్బంది డాక్టర్ ఎం. నిరంజన్, డాక్టర్ ఎం. అరుణ్ కుమార్, టి. రాజు, సిహెచ్. ప్రకాష్ సహా పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కూడలి వద్ద బాణాసంచాలు
## కాల్చి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**ఎల్కతుర్తి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** హనంకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన నవీన్ యాదవ్ ఎన్నిక పట్ల ఎల్కతుర్తి కాంగ్రెస్ కార్యకర్తలు ఎల్కతుర్తి అంబేద్కర్ కూడలి వద్ద బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఇది మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చాలెంజిగా తీసుకొని యాదవును గెలిపించుకున్న నాయకుడు హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దుబిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఏ ఎం సి చైర్మన్ సుకినే సంతాజి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు,సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గోలి రాజేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాక రమేష్, గొడిశాల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొర్రె మహేందర్, వీరమల్ల రంజిత్ రెడ్డి,బత్తిని రవీందర్ గౌడ్ జనగాని లక్ష్మి నారాయణ, ప్రభాకర్ రావు,సురేందర్, అంబాల జగన్,నవీన్, శనిగరం వెంకటేష్, శనిగరం సాహూ, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కమలాపూర్ కాంగ్రెస్‌లో రోడ్డెక్కిన రాజకీయం

**మరోసారి భగ్గుమన్న వర్గ విభేదాలు -ఎమ్మెల్సీ బల్మూరి.. ప్రణవ్ మధ్య కోల్డ్ వార్ బహిర్గతం**

**కమలాపూర్ సర్కిల్ వేదికగా ఉద్రిక్తత.. తోపులాట -రంగంలోకి దిగిన పోలీసులు..! ఇరు వర్గాలను శాంతింప చేసిన వైనం.**







**కమలాపూర్ నవంబర్ 14 ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓటు వేసి ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాన్ని నిర్మిస్తే.. పదవుల కోసం, పెత్తనం కోసం, అధికార దాహం కోసం వర్గ విభేదాలు పెట్టుకొని ప్రతిపక్షాలు లేకుండా పార్టీలోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, ప్రజా పాలన అందించాల్సిన ప్రభుత్వాన్ని, సేవ చేయాల్సిన అధికారులకు తలనొప్పిగా మారాయి.రాష్ట్రంలో నిత్యం వేడెక్కె రాజకీయం ఈ ప్రాంతం..! పరిస్థితులు ఏమైనా ఇక్కడి పరిస్థితులు చైతన్యవంతం..! ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు..! కానీ కొంతకాలంగా అధికార పార్టీ కాంగ్రెస్ రెండు ముక్కలుగా చీలిపోయి అటు ప్రజలకు, ఇటు అధికారులకు తలనొప్పిగా మారాయి.. ఇంతకీ ఈ ప్రాంతం ఏంటని ఆలోచిస్తున్నారా..హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం నిత్యం ఏదో ఒక అలజడితో వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అయితే శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నేతలు భారీ సంబరాలకు ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడే ట్విస్ట్ నెలకొంది..! నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వర్గీయులకు మధ్య అగ్గిరాసుకుంది. గత కొంతకాలంగా ప్రణవ్ వర్గీయులకు, బలుమూరి వెంకట్ వర్గీయులకు మధ్య అంతర్గత యుద్ధమే నడిచింది. అంతర్గత యుద్ధం కాస్త శుక్రవారం తేటతెల్లమైంది. బల్మూరి వెంకట్ వర్గానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండపు చరణ్ పటేల్ ప్రణవ్ తో సన్నిహితంగా ఉన్నప్పటికీ తనను మండల అధ్యక్షుడు నుండి తప్పించడం పట్ల ఆగ్రహానికి లోనైనట్లు సమాచారం. తనకు నచ్చని అధికారులను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని పలుమార్లు డిమాండ్ చేశారట. అయితే ప్రణవ్ సుముఖంగా లేకపోవడంతో ఆగ్రహం చెంది ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున కార్యకర్తలతో ఎమ్మెల్సీ వెంకట్ వర్గంలో చేరిపోయారు. అప్పటినుండి ప్రతి విషయంలో కంటిలో నలుసుగా పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు తయారయ్యారు. ఈ విషయాన్ని ప్రణవ్ బాబు వర్గీయులు సీరియస్ గా తీసుకున్నట్లు సమాచారం. అయితే ప్రతి విషయంలోనూ ప్రణవ్ అతని అనుచర వర్గాన్ని నిత్యం ఈ వర్గం విమర్శిస్తుండడం పార్టీలో తీవ్ర స్థాయిలో చర్చకు వచ్చింది. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏర్పడిన కాంగ్రెస్ విజయం రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా కమలాపూర్ కాంగ్రెస్ రాజకీయంలో రాజకీయాలు రోడ్డు ఎక్కి విలువలను కోల్పోయాయి. లీడర్ల మధ్య ఘర్షణ గరం గరం ఒకరిని ఒకరు నెట్టేసుకుని ఉద్రిక్తత పరిస్థితులను నెలకొనేలా దారి తీసాయి. ప్రణవ్ బాబు వర్గీయులు మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, డాక్టర్ మౌటం కుమారస్వామి, పోడేటి భిక్షపతి, పుల్ల శోభన్ బాబు, మరి కొంతమంది కార్యకర్తలు, మరోవైపు చరణ్ పటేల్, కానిపర్తి మాజీ సర్పంచ్ మాట్ల రవీందర్, బోయిని హనుమాన్ ప్రసాద్, బొంకూరి కుమార్ వర్గీయులు కమలాపూర్ బస్టాండ్ సెంటర్లో సంబరాలు జరుపుకుంటున్నారు ఈ తరుణంలో ఎమ్మెల్సీ వెంకట్ ఫోటోలతో డీజే ఏర్పాటుచేసి సంబరాలు జరుపుకుంటే పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఫోటో లేదని ప్రణవ్ వర్గీయులు అభ్యంతరం తెలిపారు. మాట మాట పెరిగి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనేసరికి వెంటనే ఘటన స్థలికి కమలాపూర్ సిఐ ఎలుకటూరి హరికృష్ణ, ఎస్సై అనంతగిరి మధు సిబ్బందితో పరిస్థితులను అదుపు చేసే చర్యలు చేపట్టారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ వర్గ విభేదాలు భగ్గుమని ఒకరినొకరు తోసుకొని ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ప్రణవ్ ఫోటో లేకుండా కార్యక్రమాలు చేయడం ఏంటని ప్రణవ్ వర్గీయులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరి నేతలు రోడ్లపై ఇలా వ్యవహరిస్తుంటే సామాన్య ప్రజల సంక్షేమం ఎవరు పట్టించుకుంటున్నారని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులే రేపటి స్థానిక సంస్థల్లో కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీకి భారీ మూల్యం తప్పదని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టి వర్గ విభేదాలకు చెక్ పెట్టకుంటే తీవ్ర స్థాయిలో పార్టీ నష్టపోతుందని రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ వర్గ విభేదాలతో కమలాపూర్ ప్రజలు, అధికారులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు.

## చింతగట్టు మండల పరిషత్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే సందడి



**హసన్ పర్తి, నవంబర్ 14(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలం 65వ డివిజన్ చింతగట్టు గ్రామంలోని సుభాష్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్లోబల్ గ్రానైట్ యజమాన్యులు పరుచూరి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, విద్యార్థినులకు స్కూలు దుస్తులు, టైలు, బెల్టులు, బ్యాగులు పంపిణీ చేశారు.అంతేకాక పాఠశాల పరిసరాల అభివృద్ధి దృష్ట్యా స్కూలు కాంపౌండ్ గేటును కూడా అందజేస్తామని కృష్ణమోహన్ వెల్లడించారు. కార్యక్రమంలో గ్లోబల్ గ్రానైట్ (చింతగట్టు) ఇన్‌ఛార్జి నిడుమనూరి రవీంద్ర, గుడిసె సుశీల్, ఆపరేటర్ రామంచ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ 14 నవంబర్ (ప్రజాజ్యోతి)** హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ పాల డెయిరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ లో ఉన్న మిషనరీ, కోల్డ్ స్టోరేజ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీలో ప్రస్తుతం ఉన్న మిషనరీ పనితీరు, పాలు, పాల ఉత్పత్తుల గురించి విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం 15 వేల లీటర్ల కెపాసిటీతో డెయిరీ నడుస్తుందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాల సేకరణ చేపడుతున్నామని, పదివేల లీటర్ల విజయ డెయిరీ పాలను మార్కెట్లో విక్రయిస్తున్నామని, 7500 లీటర్ల పాలను ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పెరుగు, పాల నాణ్యతకు సంబంధించిన తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీ ప్లాంట్ లో ఆధునిక టెక్నాలజీ తో నడిచే మిషనరీ కోసం నిధులు కేటాయించాలని డిడి శ్రవణ్ కుమార్ కలెక్టర్ ను కోరారు. డెయిరీ అభివృద్ధికి, నూతన మిషనరీ ఏర్పాటుకు విడతల వారీగా నిధులను కేటాయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డెయిరీ అధికారులు పాల్గొన్నారు.

## జేఎన్ఎస్‌లో ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

**అభ్యర్థులకు మెడికల్ పరీక్షలను నిర్వహించారు**



**హనుమకొండ 14 నవంబర్ (ప్రజాజ్యోతి)** హనుమకొండ జేఎన్ఎస్ లో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కొనసాగుతుంది. శుక్రవారం జోగులాంబ గద్వాల, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట్, ఖమ్మం జిల్లాలకు చెందిన అభ్యర్థులు 791 కి గాను 590 మంది జేఎన్ఎస్ లో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ కి హాజరు కాగా ఆర్మీ అధికారులు పరుగు, ఫిజికల్ ఫిట్ నెస్, ఇతర టెస్టులను నిర్వహించారు. గురువారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ టెస్టుల్లో పాల్గొన్న అభ్యర్థులకు మెడికల్ పరీక్షలను శుక్రవారం నిర్వహించారు.

# ఘనంగా ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు,డి.ఈ.ఓ సిద్ధార్థ రెడ్డి,ములుగుమార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు పిఏసిఎస్ చైర్మన్ సత్తిరెడ్డి,ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి,ఓపెన్ స్కూల్ కో ఆర్డి నేటర్ కృష్ణబాబు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రంథాలయ పితా మహుడు ఎస్ఆర్ రంగ నాథన్,జవహర్ లాల్ నెహ్రూ, సర్వస్వతి అమ్మ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మాట్లాడుతూ.. గ్రంథాలయానికి వస్తున్న పాఠకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని,వారు కోరిన




పుస్తకాలు,అవసరమైన ఫర్నిచర్,టాయిలెట్ బ్లాక్ లు, నూతన భవనం ఏర్పాటు చేయడంతో పాటు బోరు,షెడ్ నిర్మించడం జరిగిందన్నారు. ములుగు జిల్లాలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సరిగా ఉపయోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్.నిఖిల్,గ్రంథ పాలకురాలు బి.సమ్మక్క గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

### - విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ సందడిగా మారిన పాఠశాల



**వరంగల్ సిటీ, నవంబర్ 14(ప్రజాజ్యోతి):** భారత దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నగరంలోని రంగశాయిపేట గణేష్ నగర్ లోని అభ్యాస స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ మీర్జా అఖిల్ ఉల్లా బేగ్ తమ చేతుల మీదుగా ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమయానికి కొలమానం కాలం గడిచిపోవడం కాదు.. కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం.. ఎలా ఉన్నాం ఏం సాధించాం అన్నది ముఖ్యం అని అన్నారు. పిల్లలు సమాజానికి పునాదులు దేశ భవిష్యత్ అంతా చిన్నారులైన మీ మీదనే ఆధార పడి ఉందని అన్నారు. ఉపాధ్యాయులైన పిల్లలను ఉద్దేశించి దేశ భవిష్యత్ ను ప్రపంచ రూపు రేఖలు తీర్చి దిద్దే విషయం లో ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యం అని అన్నారు. ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ చీకటి నుండి వెలుగును ప్రసాదించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చిన్నప్పటి నుండే కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలో అభ్యాస పిల్లలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో గా కరీం, డైరెక్టర్ గా సైఫ్, ప్రిన్సిపాల్ గా హిబహ్, ఇర ఇంచార్జులుగా రిషిత, సహస్ర, సాయి, యశ్వంత్, పిఈటీ లు గా యశ్వంత్, సమీర్ వ్యవహరించారు. యాంకర్స్ గా ఇబహ్, ఇరాన్, ఆదిత్రి, అక్షర వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందించారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అబ్బుర పరిచాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేహమత్, ఇంచార్జీ కోల రాము, రజిని, భారతి, ప్రియాంక, సుమయా, పాల్గొన్నారు.

# మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణం కావాలి

### - అధికారులు క్షేత్ర స్థాయి లో దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :** నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం మీద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ లు, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్ రివ్యూ చేసారు. అన్ని మండలాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చే పట్టలేదో అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి లబ్ధిదారుల తో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి గ్రూప్ ల ద్వారా లబ్ధిదారులకి రుణాలని ఇప్పించి నిర్మాణాలు ప్రారంభించే విధంగా పేద లబ్ధిదారులకు సహకరించాలన్నారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. సూర్యాపేట నుండి వస్తున్న ఇసుకను త్వరగా సరఫరా చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ఏడి ని కలెక్టర్ ఆదేశించారు.రోజుకి కనీసం 50 ట్రిప్ ల ఇసుక రవాణా అయ్యేలా చూడాలన్నారు. ప్రధాన మంత్రి ఆవజ్ యోజన పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ రేపటి లోగ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థినికి ఆపన్న హస్తం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 14**



మండలంలో సూరారం గ్రామానికి చెందిన యాతం సంధ్యారాణి అనే విద్యార్థినిని పలువురు దాతలు ముందుకు వచ్చి ఆదుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసు కున్నది. సూరారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని జఫర్ గడ్ లోని కస్తూరి బా పాఠశాలలో ఇంటర్ వరకు చదివి మండల టాపర్ గా నిలిచింది. జనగాంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.యస్సీ నర్సింగ్ కోర్సులో సీటు పొందడం జరిగింది. కాగా కళాశాలలో జాయిన్ కావాలంటే ఆరు వేల రూపాయల ఫీజు చెల్లించాలి.ఫీజు కట్టలేని నిస్సయ స్థితిలో ఉన్న విద్యార్థిని పరిస్థితి తెలుసుకున్న మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగందర్ -కమల శుక్రవారం కస్తూరీ బా పాఠశాల కు వెళ్ళి విద్యార్థినికి ఆరువేల రూపాయలను అందించడం జరిగింది. అదేవిధంగా అంచూరి సురేష్ , మహ్మద్ ముజీబ్ , ఉల్లి శివరాజు, భూక్య కి మా నాయక్ కలిసి ఒక్కొ క్కరు 1000 చొప్పున మొత్తంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని విద్యార్థినికి అందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ స్వప్న తోపాటు ఉపాధ్యాయనీలు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - మైనార్టీ బాలికల గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



ములుగు మండలం దేవగిరి పట్నంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవంతో పాటు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో పాఠశాల విద్యార్థులే టీచర్లుగా వ్యవహరించి అందరిని తమ బోధనతో ఆకట్టుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా భారతదేశ మొట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొనడం వల్ల ఉపాధ్యాయ వృత్తి విలువలు అవగతం అవుతాయని అన్నారు.విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు

**రాయపర్తి నవంబర్ 14 ప్రజా జ్యోతి**




హైదరాబాద్ జూబ్లీ హిల్స్. ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాయపర్తి బస్టాండ్ ఆవరణలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఘనంగా బాణసంచాలు పేల్చి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలను నిర్వహించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అభిమానం ఉన్నదని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలే ఆయన గెలుపు కు నిదర్శనం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల్ల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి టీపీసీసీ మాజీ కార్యదర్శి ఏ ఎం సి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మహేందర్ రెడ్డి కళ్యాణ్ గౌడ్, మహమ్మద్ రఫీ, భాష కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు



**రాయపర్తి నవంబర్ 14, ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకువచ్చిన ధాన్యం రాశులను పరిశీలించారు. రాయపర్తి అంగడి సెంటర్ రాగన్న గూడెం పెరికేడు గ్రామాలలనిర్వహిహిస్తున్న ఐకెపి సెంటర్లను అమీ పరిశీలించారు. అనంతరం మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వహకులకు సలహాలు సూచనలను అందించారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని కాంటాలు నిర్వహించిన 48 గంటల్లో కథలు డబ్బు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు ఇది కాక సన్నధాన్యానికి క్వింటాలకు 500 రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని అన్నారు. ఆరబోసి తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమశాతం తక్కువ ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు జరిగిన తమ దృష్టికి తీసుకొని రావాలని లేనిచో ఆన్లైన్లో ఫిర్యాదు చేయాలని కోరారూ. కార్యక్రమం లో శ్రీనివాస్, ఏపీ ఎం రవీందర్ ఐకెపి నిర్వాహకులు సిఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం




**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :**
వాస్విక్ ఫౌండేషన్ 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్లో ఉత్సవాలని ఘణంగా నిర్వహించడం జరిగింది. వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా డీసీపీ రాజ మహేందర్ నాయక్, మాజీ సీబీఐ జెయింట్ డైరెక్టర్ జేడి లక్ష్మీనారాయణ, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జనగామ జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలు అందిస్తుందని, కరోనా సమయంలో అనేక సేవలందించారు అని తెలుపుతూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు .ఫౌండేషన్ కలకాలం విజయవంతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వినూత్నమైన సేవా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా ఉన్నారని అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ ఫోన్ టీవీలకు ఎక్కువగా అలవాటు పడకుండా చక్కగా చదువుకుని మీ ప్రాంతానికి, తల్లి తండ్రులకి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. డీసీపీ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ వారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా గత ఐదు సంవత్సరాలుగా నిరంతరం బేరికేడ్లు అందిస్తున్నారని అలాగే యువత మాదకద్రవ్యాలకి అలవాటుపడకుండా అవగాహన సదస్సులు నిరంతరం ఏర్పాటుచేస్తూ యువతని చైతన్య పరుస్తున్నారని, ఛైర్మెన్ నరేష్ కుమార్, వైస్ చైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఫౌండేషన్ చైర్మెన్ మాట్లాడుతూ 2019 నవంబర్ 14న స్థాపించి నిరంతరాయంగా సేవలను అందించడంలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయేకాలంలో కూడా ఇంతకు రెట్టింపు శక్తితో సేవ కార్యక్రమాలను విస్తరిస్తాము అని తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంపై సంబరాలు




**వాజేడు, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఘనవిజయంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 24 వేల 711 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు ల ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టి, టపాసులు పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, పథకాలకు ఆకర్షితులై జూబ్లీహిల్స్ లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడం శుభ పరిణామమన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఘనవిజయం సాధించేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాజేడు సొసైటీ ఉపాధ్యక్షుడు వత్సవాయి జగన్నాథరాజు, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దాట్ల సీతారామరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే కాజావలి, కాకర్లపూడి కళ్యాణ్, చెన్నం ఎల్లయ్య, దాట్ల కాళీకృష్ణ, చెన్నం రామ్మూర్తి, గుద్దేటి వెంకటేశ్వర్లు, సుధీర్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మాపురం ప్రైమరి స్కూల్లో

# ఘనంగా బాలల దినోత్సవం..!

**-నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించిన ప్రిన్సిపాల్ విజయ**



**సంగెం,నవంబర్14(ప్రజాజ్యోతి):** బాలబాలికలు భావి భారతావని స్వప్నాలని తిమ్మాపురం ప్రైమరి స్కూల్ ప్రిన్సిపల్ విజయ అన్నారు. శుక్రవారం రోజున బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డాన్స్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్, వేణుగోపాల్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి నవంబర్ 14 ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గణేష్ కుంట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందినమునవత్ బావుసింగ్ పార్థివా దేహానికి శుక్రవారం ఘనంగా నివాళ్లు అర్పించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మునవత్ లకపతి తండ్రి,మునవత్ బావుసింగ్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, మునవత్ ఛత్రు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నూతన మండల కమిటి ఎన్నిక

**కన్నాయిగూడెం,నవంబర్14 (ప్రజా జ్యోతి):**



ఆదివాసి హక్కుల పోరాట సమితి ఎన్నికలను తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహి ంచారు. మండల స్థాయి నాయ కులు, సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన మండల కమిటి అధ్యక్షుడు అలం రాంబాబు, ఉపాధ్యక్షుడు తూరం చొక్కరావు,మడప వెంకటేష్,అలం రాంబాబు, ప్రధాన కార్యదర్శి రాయకంటి కిరణ్,సహాయ కార్యదర్శులు తల్లడి లక్ష్మయ్య,చింత కృష్ణా రావు,అలం వెంకటేష్,రాయ కంటి కార్తీక్,చిడం రవి, సాంస్కృతిక కార్యదర్శి,చర్ప సురేందర్, సభ్యులుగా నల్లెబోయిన గంగాధర్,వాసం నరేందర్ మడప సందీప్, అలం ముత్యాలరావు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చందా మహేష్ మాట్లాడుతూ..ఆదివాసీ హక్కుల పరిరక్షణ,భూ హక్కులు,అటవీ హక్కులు, విద్యా అవకాశాల సాధన కోసం సమితి మరింతబలంగా పనిచేయాలని,కొత్తగా ఎన్నుకోబడ్డ కమిటీ ఆదివాసీ ప్రజల హక్కుల సాధనలో నిబద్ధతతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు పొడెం నర్సింగరావు,జిల్లా కోశాధికారి సోలం సురేష్, మండల ప్రతినిధులు, యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సన్ వాల్లీ హై స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 14**
జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సన్ వ్యాలి హై స్కూల్ లో నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుక దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. పిల్లల పట్ల నెహ్రూ గారికి ఉన్న ప్రేమను స్మరించుకుంటూ, 1954 నుండి ఆయన జయంతిని బాలల దినోత్సవం గా జరుపుతున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీలు, నాటికలు, నృత్యాలు, పాటలు, వక్తృత్వ వికాస పోటీలు, వ్యాసరచన వంటి ఎన్నో రంగుల కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించాయి. ప్రత్యేక ఆకర్షణగా చిన్నారులు తమ భవిష్యత్ కలలను ప్రతిబింబించే విధంగా వివిధ వేషధారణల్లో హాజరయ్యారు. డాక్టర్, లాయర్, పోలీస్, ఐఏఎస్ ఐపీఎస్, బిజినెస్‌మ్యాన్, సైంటిస్ట్, టీచర్ మొదలైన వృత్తుల వేషధారణలో విద్యార్థులు అందంగా ప్రదర్శన ఇచ్చారు.పిల్లలు ఈ విధంగా పాల్గొనడం ద్వారా, “ఇదే మా కల రేపు నిజంగానే ఈ స్థానాల్లో మెరిసే వ్యక్తులమవుతాం” అని తమ ఆశయాలను స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సన్



వాల్యూ పాఠశాల కరస్పాండెంట్ శంకర్ మాట్లాడుతు “నేటి చిన్నారులే రేపటి భారత పౌరులు. పిల్లల కలలు చిన్నవైనా, పెద్దవైనాప్రతి కలకు విలువ ఉంది. పిల్లలకు మంచి విద్య, సత్సంకారాలు, ధైర్యం, మార్గనిర్దేశనం ఇవ్వడం ద్వారా వారిని సమాజానికి ఉపయోగపడే నాయకులుగా తయారుచేయాలి. సన్ వ్యాలి విద్యార్థులు భవిష్యత్తులో దేశానికి గర్వకారణం అవుతారని నాకు నమ్మకం” అని తెలిపారు.తరువాత విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజల విశ్వాసానికి జూబ్లీహిల్స్ ఫలితమే నిదర్శనం

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో సంబరాలు

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14 ప్రజాజ్యోతి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల భారీ మెజారిటీ విజయం సాధించడంతో జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు చెప్పారని అన్నారు. వారి మాటలకన్నా వారి కుట్రలకన్నా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులే ప్రజలకు కనిపించాయని, బీఆర్ఎస్ పెట్టిన ఎత్తుగడలు అన్నీ తుడిచిపెట్టుకుని, కాంగ్రెస్ అభ్యర్థి భారీ



మెజారిటీతో గెలిచాడని, ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు నిజాలు అంగీకరించడం లేదని, ప్రజలు వారిని ఎందుకు తిరస్కరించారో తెలుసుకోకుండా, మాయ మాటలతో తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉపఎన్నిక ఫలితం ఒక్కరోజు రాజకీయమే కాదని, తెలంగాణలో జరుగుతున్న ప్రజా ఉద్యమమని, ఈ ఊపు రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరింత బలంగా నిలబెడుతుందని అన్నారు. జనగామ జిల్లాలో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీని గ్రామాల వరకు బలోపేతం చేస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్, జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెంటర్ ప్రారంభోత్సవం

**రఘునాథపల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)**
కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి హెడ్మాస్టర్ సునీత అధ్యక్షత వహించినారు ముఖ్యఅతిథిగా రఘునాథపల్లి మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ పాల్గొని ప్రారంభోత్సవం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరముల నుండి మూతబడిన స్కూలును పునః ప్రారంభమై గ్రామస్తుల పట్టుదలతో ఈరోజు 110 మంది విద్యార్థులతోటి నడిపిస్తున్న ఈ పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెంటర్ ను మంజూరు చేయడం జరిగినది అది సక్రమంగా నడిచే విధంగా చూసుకుంటామని ఏ ఇబ్బందులు వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది, ప్రభుత్వం విద్యకు మంచి ప్రోత్సాహము ఇస్తున్నందున దీనిని గ్రామస్తులు మంచిగా వినియోగించుకోవాలని వచ్చే విద్యా సంవత్సరం 250 మంది చేర్పించాలని కోరడం జరిగినది అదేవిధంగా రాపోలు రామ్మూర్తి మాట్లాడుతూ ఈ సంవత్సరము 110 మందిని విద్యార్థులను చేర్పించడం జరిగినది పాఠశాలను రిపేర్ చేయించి నా మన ప్రియతమ నాయకుడు కడియం శ్రీహరి మనకు ఎంతో సహకరించినారు వారి సహకారం మన గ్రామ ప్రజలము వారికి రుణపడి ఉంటామని తెలియజేయడం జరిగినదిఈ పాఠశాల గతంలో మూతపడి రీఓపెన్ చేయించి ఇవాళ మంచి విద్యను అందించే ఉపాధ్యాయులను నియమించి ఈ మండలంలో రెండు ప్రీ ప్రైమరీ సెంటర్స్ సాంక్షన్ అయితే అందులో ఒకటి ఖిలేశాపూర్, కంచనపల్లి పల్లికి ఇవ్వడం జరిగింది ఇట్టి




కార్యక్రమము రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య పైన ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి నాలుగు సంవత్సరాల పిల్లలకు గవర్నమెంట్ స్కూల్ లలో జాయిన్ చేసి విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమం ఏదైతే తీసుకున్నారో అది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి విద్య పైన ఉన్ననిబద్ధత అని ఒక విద్యాసంస్థ గ్రామంలో ఉంటే బీద విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంది వారు ఉన్నత స్థాయికి ఎదిగితే ఆ గ్రామం బాగుపడుతుందని నమ్మి పట్టుదలతో దానిని ముందుకు తీసుకపోవడం జరిగినది పట్టుదలతో పనిచేసి వచ్చే విద్యా సంవత్సరం గ్రామములో పార్టీలకతీతంగా గ్రామ పెద్దల మందరం కలిసి 250 మంది పిల్లలను చేర్పించే కార్యక్రమం అందరం కృషి చేయాలని గ్రామస్తులను కోరడం జరిగినది ఈనాటి కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ అయిత జయరాములు మాట్లాడుతూ ఈ స్కూలు పు పునర్ ప్రారంభమై ఇంత అభివృద్ధి చెందుతుందని నేను ఊహించలేదని అన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి సంపత్, మాజీ ఎంపీటీసీ కారం పూరి వెంకట నర్సయ్య,కాంటెస్టెడ్ ఎంపీటీసీ బాలాపూర్ రాజేందర్, డాక్టర్ ఈశ్వరయ్య, తుమ్మ జోజి రెడ్డి, తాళ్లపల్లి సందీప్, ఇల్లెందుల బిక్షపతి,కేమిడి బిక్షపతి,ముక్కెర ఐలయ్య, యాట కొమురయ్య, వంగ సిద్దేశు, ముక్కెర రాజు ముఖ్యంగా ఈ రోజుల్లో ఏ లబ్ధిని ఆశించకుండా స్కూల్ కు పెయింటింగ్ వేసిన కందుకూరి మల్లేష్ .నాలకపల్లి దయాకర్గొల్లూరి ప్రవీణ్ .గొంగళ్ల అనీలు. రాజు. వారికి గ్రామ ప్రజల నుండి పిల్లల తల్లిదండ్రుల నుండి ఉపాధ్యాయుల నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బాధిత కుటుంబానికి పరామర్శ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి నవంబర్ 14 ప్రజాజ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి' గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గదారి ఉపేందర్ తండ్రి గదారి వెంకన్న ఇటీవల మరణించగా, శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేసినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిది గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్ స్థానిక నాయకులు పార్టీ ముఖ్య నాయకులు కత్తి సోమన్న, బూడిద సోమయ్య, బూడిద శ్రీధర్, కందుకూరి శ్రవణ్, వినోద్, రవీందర్, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ గెలుపు

**కాళేశ్వరం, నవంబర్ 14.ప్రజాజ్యోతి**



కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్లే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు నిదర్శనం అని మండల సీనియర్ నాయకులు మంచినీళ్ల దుర్గయ్య అన్నారు. గత పది సంవత్సరాల బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలల్లో ఇచ్చిన హామీలు గృహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలండర్, ఆరోగ్యం శ్రీ, రైతు రుణమాఫీ, కొత్తరేషన్ కార్డ్, నెరవేర్చిందని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందంన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారితో గెలిపించిన ముఖ్యమంత్రి కి మంత్రులకు, ఎమ్మెల్యే లకు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దుర్గయ్య కృతజ్ఞతలు తెలిపరు.

# ముత్యాలమ్మ గుడి ప్రహరీ గోడ పనుల పరిశీలన



**రాయపర్తి నవంబర్ 14 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలో ముత్యాలమ్మ గుడికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించినట్లు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ గుడికి ప్రహరీ గోడ మరియు లోపల భాగంలో సీసీ పనులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపిస్తున్న సందర్భంగా, శుక్రవారం ముత్యాలమ్మ గుడి పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు ,లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్లు గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కాస్రబోయిన సంబరాజ్, భోజ్య నాయక్, మైస వెంకటేశం, ఎండీ యకూబ్, గారే విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ హైస్కూల్లో ఘనంగా

# బాలల దినోత్సవ వేడుకలు

### ప్రిన్సిపల్ కటకం రాజుచే విద్యార్థులకు బహుమతులు

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్14**



నవంబర్ 14 బాలల దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.రేగొండ మండల కేంద్రంలోని విక్టరీ హైస్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ కటకం రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు "ఫ్యాన్సీ డ్రెస్ షోను" నిర్వహించారు.విక్టరీ హైస్కూల్లో నిర్వహించినపాఠల దినోత్సవం లో ముందుగా నెహ్రూ చిత్రపటానికి ప్రధాన ఉపాధ్యాయులు కటకం రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు కటకం రాజు పిల్లలకి నెహ్రూ జీవితంలోని విశేషాలను వివరించారు.దేశ స్వాతంత్ర%శీ% కోసం నెహ్రూ చేసిన పోరాటం, స్వాతంత్రం అనంతరం దేశానికి ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను విద్యార్థులకు రాజు వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఫ్యాషన్ షో, పలు సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలు విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడంతో పాటు స్వీట్స్,పండ్లు,మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు సంతోష్, రాకేష్, అరుణ, శిరీష, మౌనిక, అనురాధ, శైలజ, శృతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్,పండ్ల పంపిణీ

**గీసుగొండ, నవంబర్14 (ప్రజాజ్యోతి):**



బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని మచ్చాపూర్ గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థి వేల్పుల సురేష్ యాదవ్ అధ్వర్యంలో విద్యార్థులకు పండ్లు,నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్,ఎరేజర్,షార్ప్నర్ లను శుక్రవారం అందచేశారు.భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ..పదవతరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో 10/10 జిపిఎ సాధిస్తే ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు యస్.రవీందర్,కరుణ కుమారి, ఉపాధ్యాయులు ఉల్లి పద్మజ అన్నపూర్ణ,తిరుపతి,సంపత్,సౌందర్య,మైత్రి విశ్వంత్,లక్క చందు,గణేష్ తదితరులు పాల్గొన్నారు

# మద్దతు ధరతో బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో

# 48 గంటల్లో జమ చేయాలి

**పర్వతగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అలసత్వం వహించకుండా వెంటనే ధాన్యం కాంటాలు పెట్టి అనంతరం మద్దతు ధర తోపాటు బోనస్ డబ్బులు 48 గంటల్లో రైతుల ఖతాలలో ఒకేసారి జమచేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చీమల భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంతా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు సర్వేలు నిర్వహించి ఎకరానికి పదివేల రూపాయలు ప్రభుత్వం ప్రకటించి 15 రోజులు గడిచిన కూడా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక ఎమ్మెల్యే గండ సత్తన్న

### చైర్మన్ విజ్ఞన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్14**



దేశంలో సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శుక్రవారం 72 వ,అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా రేగొండ మండలం కేంద్రంలోని ప్రాథమిక సహకార కార్యాలయంలలో డి సి ఓ వాల్యా,పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు,సీఈవో కోడూరి జగన్ ఆధ్వర్యంలో 72వ సహకార వారోత్సవాల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. సహకార వ్యవస్థ సహకారం అనేది అభివృద్ధికి ఆధ్యారం అని,సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తోందని అన్నారు.రైతు, కార్మికుడు,చిన్న వ్యాపారవేత్త వీరి అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.ప్రభుత్వం సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ప్రతి గ్రామంలో సహకార భావన పెంపొందితే ఆ గ్రామం ఆర్థికంగా ఎంతో బలపడుతుందన్నారు.సభ్యుల భాగస్వామ్యంతో నడిచే సహకార సంఘాలు పారదర్శకంగా,నమ్మకంగా పనిచేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి.పాలు,వ్యవసాయం,మార్కెటింగ్ రంగ స్థాయి రుణాల విషయంలో సహకార సంస్థల సేవలు అమూల్యం అన్నారు.యువత ఈ రంగంలో ముందుకు రావాలని,ఆధునిక సాంకేతికతను అవలంబిస్తూ సంఘాలు తమ సేవలను విస్తరించాలి" అని సంబంధిత అధికారులకు సూచించారు.సహకార వారోత్సవాలు మనకు సహకారం,ఐకమత్యం,సామాజిక బాధ్యతలను 14న,పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినంతో పాటు గ్రంథాలయ వారోత్సవాలు,సహకార వారోత్సవాలు వారం రోజులపాటు నిర్వహించే వేడుకలని,ఈ వారం సందర్భంగా అన్ని సంఘాలు ప్రజలకు మరింత దగ్గరగా సేవలందించాలి అని ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిఓ వాల్యా తో పాటు ఉమ్మడి రేగొండ మండల పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు,జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య,ఎంపీడీవోలు ఎం వెంకటేశ్వరరావు,గడ్డం రాంప్రసాదరావు,బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,రేగొండ మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మటక సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్, సూధనబోయిన ఓం ప్రకాష్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, మేకల భిక్షపతి, ఓబిసి మండల పార్టీ అధ్యక్షులు వీరబ్రహ్మం, బానోతు రవీందర్, మాజీ ఎంపిటీసీలు మైస సుమలత భిక్షపతి, పట్టెం శంకర్ , చిగురు మామిడి కుమారస్వామి,మాజీ సర్పంచులు బొజ్జం రవి, నాంసాని రాంబాబు,పాత పెల్లి సంతోష్ ,క్యాతం సదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు తోట రఘు, నిమ్మల విజేందర్, మండల నాయకులు కొలెపాక ప్రసంగి, కోలపాక సాంబయ్య, రొంటల సదానందం,మాజీ చైర్మన్ వెంకటస్వామి, సొసైటీ సిబ్బంది శ్రీకాంత్ చారి, సంతోష్ ,గ్రామ కమిటీల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే సర్కార్ కే బీహార్ ప్రజల పట్టం

### బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్

**టేకుమట్ల నవంబర్ 14 ప్రజాజ్యోతి న్యూస్**



నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నితీష్ కుమార్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బీహార్ లో గత కొన్నేళ్లలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు మళ్లీ పట్టం కట్టారు అని బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ అన్నారు.బీహార్ లో మునుపెన్నడూ లేని రీతిలో రహదారులు, రైల్వేలు,ఎయిర్పోర్టులు,పాఠశాలలు,విశ్వ విద్యాలయాల వంటి మౌలిక సదుపాయాల కల్పనలో పురోగతి , ఉద్యోగ స్వయం ఉపాధికల్పన,'సబ్కా సాత్ - సబ్కావికాస్' లక్ష్యంగా రైతాంగం, యువత,మహిళా సంక్షేమం,శాంతి భద్రతల పరిరక్షణతో మరోసారి ప్రజలు ఎన్డీయేనిఆదరించారు.గత కొన్ని నెలలుగా రాహుల్ గాంధీ లేవనెత్తిన తప్పుడు ఓటుచోరీఆరోపణలను, రాజ్యాంగ వ్యవస్థల పై తప్పుడు ఆరోపణలు చేసి యువతను తప్పుదోవ పట్టించి శాంతిభద్రతల సమస్య సృష్టించాలని చేసిన ప్రయత్నాన్ని ప్రజలు తిరస్కరించారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజాదరణకోల్పోవడం, లాలూప్రసాద్ యాదవ్ కుటుంబ అరా చక పాలనతో దేశమంతా బీహార్ అంటే జంగల్ రాజ్ అనుకునేలా చేసిన పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.

# భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,నవంబర్ 14**



శుక్రవారం రోజున భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసి ,టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ మాట్లాడుతూ ఈ ఎన్నిక కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సవాన్ని ఇచ్చిందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధిని కోరుకొని రేవంత్ రెడ్డి గారికి అండగా నిలిచారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే విధమైనటువంటి మద్దతుని అందిస్తామని, ఈ విజయం పట్ల ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు చల్లూరి మధు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీను, ముంజాల రవి,క్యాతరాజు సాంబమూర్తి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి అశోక్, కాసింపల్లి మాజీ సర్పంచ్ భూమయ్య గారు, బొతు రాజేష్ గారు, సమ్మయ్య గారు, జోరు వెంకటేశ్వర్లు గారు, బాలరాజు గారు, బొతు రమేష్, గోగుల మదన్మోహన్, రవి , కంచర్ల సదానందం గారు,ముత్యాల శ్యామ్ గారు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంబరాలు

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 14**
జూబ్లీహిల్స్ లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘణ విజయం సాధించిన సందర్భంగా రూపిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బండారి దేవేందర్, మద్ది శంకర్, తోట రఘు, నాగపూరి శంకర్, నాగపురి శ్రీధర్, ముడుతనపెల్లి శంకర్, నాగపూర్ తిరుపతి, నాగపూరి మొగిలి, అల్గం రాజు, అల్గం రమేష్, పిట్ట మహేందర్, నాగపూరి లింగయ్య, పంచగిరి నరేష్, మొట్టె కుమార్, పిట్ట అయిలయ్య,



ముడుతనపెల్లి రాజు, రాజు, గంద్రతి నర్సయ్య, చెల్పురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం



**చెన్నారావుపేట నవంబర్14 (ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో బాలల దినోత్సవ ఉత్సవాలను ప్రిన్సిపల్ చిట్ట జ్యోతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో ప్రిన్సిపల్ గా పులి రిత్విక వ్యవహరించడం జరిగింది పిల్లలే ఉపాధ్యాయులుగా మారి వారు వారు ఎంచుకున్న సబ్జెక్టులను చాలా బాగా బోధించడం జరిగింది. దీనికోసం పిల్లలు చాలా అందంగా,హుందాగా ముస్తాబై ఉపాధ్యాయుల మాదిరిగా తయారై వారు ఎంచుకున్న సబ్జెక్టును మంచిగా ప్రిపేర్ అయి అద్భుతంగా తరగతి గదిలో ప్రదర్శించడం జరిగినది ఈ సందర్భంగా మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని గురించి మాకు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తే ఎంత కష్టం ఉన్నదో తెలిసి వచ్చింది ఇందులో కొంతమంది విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని తమ అభిప్రాయాలను వెలిబుచ్చడం కూడా జరిగింది. ఉత్తమ విద్యా బోధన చేసిన విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రిన్సిపాల్ శ్రీమతి చిట్ట జ్యోతి గారు మరియు ఉపాధ్యాయ బృందం అందరూ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది

**మాక్ పోలింగ్**
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పిట్టల అర్జున్ కుమార్, సిలువేరు మహేందర్, మహమ్మద్ యాకూబ్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మాక్ పోల్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు పోలింగ్ అధికారులుగా విద్యార్థినీ విద్యార్థులను నియమించడం జరిగింది. కాలేజీ స్థాయిలో ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ (బాలురు మరియు బాలికలు) పాఠశాల స్థాయిలో బాలురు మరియు బాలికలకు ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఎన్నికను చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగింది నిజమైన ఎన్నికలు ఎలా జరుగుతాయో విద్యార్థిని విద్యార్థులకు పూర్తిగా అర్థమయ్యేరీతిలో ఈ మాక్ పోలింగ్ను నిర్వహించడం జరిగింది ఇందులో చాలామంది విద్యార్థినే విద్యార్థులు పోటీలో నిల్చోవడం జరిగింది ఇందులో విజేతలు అయినా విద్యార్థులు కాలేజీ స్థాయిలో బాలుర విభాగంలో ప్రెసిడెంట్ దేవులపల్లి రంజిత్ వైస్ ప్రెసిడెంట్ వినోద్ బాలికల విభాగంలో ప్రెసిడెంట్ గా పాశం అక్షయ వైస్ ప్రెసిడెంట్ గా సుప్రజ పాఠశాల స్థాయిలో బాలుర విభాగంలో ప్రెసిడెంట్ గా రామ్ చరణ్ వైస్ ప్రెసిడెంట్ గా రిత్విక్ బాలికల విభాగంలో ప్రెసిడెంట్ గా మహేశ్వరి వైస్ ప్రెసిడెంటుగా కీర్తన ఎన్నిక కావడం జరిగింది వీరికి ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది డ్రాయింగ్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు గూగులోత్ అశ్వినీ మలం అఖిల వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు హారిక,అయేషా ముసా?న్ బాలల దినోత్సవం నాడు ఈ విధంగా మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి గారు ఉపాధ్యాయ బృందం అందరినీ అభినందించడం జరిగింది

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ సందడిగా మారిన పాఠశాల**

**వాజేడు, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):**
జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీయూపీఎస్ జగన్నాధపురం పాఠశాలలో భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఎంఈఓ తేజవాత్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు సెల్ఫ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్ నిర్వహించి సబ్జెక్ట్ ల వారిగా ఉపాధ్యాయులైన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులను ఎంఈఓ వెంకటశ్వరావు, పాఠశాల హెచ్ఎం భాలాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లేగల నాగరాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు(విద్యార్థులు) సమాజానికి పునాదులని, దేశ భవిష్యత్ అంతా చిన్నారులైన మీ మీదనే



ఆధారపడి ఉందని, ఉపాధ్యాయులైన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్ ను, ప్రపంచ రూపు రేఖలు తీర్చిదిద్దే విషయంలో ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యమని అన్నారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీయుపిఎస్ జగన్నాధపురం పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క విద్యార్థి(విద్యార్థుల) ప్రగతిని పేరంట్స్ సమక్షంలో చూపించారు. అలాగే పిల్లలకు ఇంగ్లీష్, తెలుగు పదాలు రాయించారు. తక్కువ సమయంలో ఎక్కువ పదాలు రాసిన విద్యార్థులకు పేరంట్స్ సమక్షంలో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ సీని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లికార్జున రావు

**కొడకండ్ల, నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :**



కొడకండ్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు శుక్రవారం సందర్శించారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని సిబ్బంది, రోగులకు డయాబెటిస్ పట్ల అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ, సరియైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా డయాబెటిస్ను నియంత్రణలో ఉంచుకోవచ్చుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కమల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భారతి, డాక్టర్ ప్రీతి సిబ్బంది పాల్గొన్నారు.

## బోజెర్వు ఎంపి యుపి ఎస్ పాఠశాలలో గణంగ బాలల దినోత్సవ వేడుకలు

**పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ**

**చెన్నారావుపేట నవంబర్14(ప్రజాజ్యోతి)**




భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బోజెర్వు లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక కోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివానంద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పై తన పరిధిలో ఉన్న ఈ జి ఎస్ పనులు ద్వారా పాఠశాలకు ఉపయోగపడేలా తన వంతు కృషి చేస్తానని ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు అనంతరం సాయంత్రం జరిగిన బాలల దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కోలాహలంతో, రంగురంగుల అలంకరణలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. పండిట్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ప్రధానోపాధ్యాయులు మరియ. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ మరియు మరియు ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ, పిల్లలు దేశ భవిష్యత్తుకు పునాదులు. మీరంతా క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. కేవలం చదువులోనే కాకుండా, ఆటపాటల్లో, కళల్లో కూడా రాణించాలనీ అలాగే, విద్యార్థులు నెహ్రూను ‘చాచా నెహ్రూ’ అని ఎందుకు పిలుస్తారో వివరించి, ఆయన బాల్యం పట్ల చూపిన ప్రేమను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్ రమేష్ రాజు, శ్వేతా శ్రీ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ కుసుమ సతీష్ ,పేరెంట్స్ కమిటీ సలహాదారు నూకల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గోరి మండలంలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి నవంబర్ 14**



మండలంలో అభివృద్ధి అనేది కేవలం శిలాఫలకాలకే పరిమితమైందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దుర్గమ్మ గుడి రోడ్డు, బీరన్న గుడి మట్టి రోడ్లకు శంకుస్థాపనలు చేశారే తప్ప, పనులు ముందుకు సాగట్లేదని విమర్శిస్తున్నారు. అలాగే గ్రామంలోని భూముల సమస్యలు మండల కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేవని, తమ సమస్యలను ఉన్నత స్థాయిలో వివరించి పరిష్కరించే నాయకులు లేరని ఆవేదన చెందుతున్నారు.

# విద్యార్థినులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: తహసీల్దార్ శ్వేతారావు

### గివ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత సానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ



రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 14
కిషోర బాలికలు రుతుక్రమ శుభ్రత (మెన్స్ట్రువల్ హైజీన్)పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం అత్యంత ముఖ్యమని రేగొండ తహసీల్దార్ శ్వేతారావు అన్నారు.లింగాలలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో గివ్ ఫర్ సొసైటీ సంస్థ సహకారంతో, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలకు ఉచిత సానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేశారు.తహసీల్దార్ శ్వేతారావు మాట్లాడుతూ రుతుస్రావ కారణంగా ఇంకా చాలా బాలికలు చదువు మానేస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన కలిగితే ఈ సమస్యను పూర్తిగా నివారించవచ్చు. బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. మెన్స్ట్రువల్ హైజీన్‌ను సిగ్గుపడకుండా తెలుసుకోవాలి, ఇతరులకు తెలియజేయాలి అని సూచించారు.గివ్ ఫర్ సొసైటీ సంస్థ చైర్మన్ సత్య చేసిన సేవలను ఆమె అభినందించారు.ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.రసాయనిక పురుగుమందుల వాడకాన్ని తగ్గించడానికి పిల్లలు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ప్రకృతిని కాలుష్యం చేయకుండా రక్షించే బాధ్యత మనందరిది అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ విజయ మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్య సాధించి మంచి స్థానాలు దక్కించుకోవాలి. ఆరోగ్యం, విద్య రెండూ సమానంగా ముఖ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ ఎఫ్ పి ఓ ఆఫీసర్ అక్కల రమేష్, సియం మేనేజర్ సాహితి, క్షేత్ర సిబ్బంది తోటకూర సుజాత, లాంసాని రమాదేవి, ఎండి చాంద్ పాషా, గజ్జల దీప, గీత, మౌనిక, శ్రీహరి, మహేష్, అఖిల్, గణపతి, రాకేష్‌తో పాటు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

### గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్



గణపురం ప్రజాజ్యోతి నవంబర్ 14
హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ అన్నారు.మండల కేంద్రం కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాణసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో ఒక బీసీ బిడ్డను నిలబెట్టి గెలిపించారని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలే కాక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని ఎన్నిక ఏదైనా గెలుపు ఇకనుండి కాంగ్రెస్ పార్టీ దే అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలుపుతూ, గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ కట్కూరి శ్రీనివాస్ విదేడే అశోక్ మోతపోతుల శంకర్ వడ్లకొండ నారాయణ బత్తిని శంకర్ ఓరుగంటి కృష్ణ పసునూటి శంకర్ పోశాల మహేష్ దూడపాక దుర్గయ్య పున్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



గణపురం ప్రజాజ్యోతి నవంబర్14
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ లోని ఎంజీఎం హైస్కూల్ యందు భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14 శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.పిల్లల పట్ల ఆయనకు ఉన్న అమితమైన ఇష్టం కారణం చేత దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్లినా పిల్లలను ఆప్యాయంగా పలకరించే అతని స్వభావానికి గాను భారత ప్రభుత్వం 1954వ సంవత్సరం నుండి నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుపుతుంది.అందులో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కు క్రీడా పోటీలతో పాటు నృత్యాలు నాటికలు పాటలు వక్తృత్వ వికాసం వ్యాసరచన పోటీలు మొదలగు కార్యక్రమాలు ప్రదర్శిస్తూ నెహ్రూ బోధనలను దార్శనికతను ఉదాత్త భావాలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా జాతి సంపదలుగా విరిసి విరియని కుసుమాలుగా ఉండి సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు.కావున పిల్లలు తల్లిదండ్రుల కలల ప్రతిరూపాలు వారికి విద్యతోపాటు మంచి విలువలను నేర్పుదాం అని తెలియజేస్తూ పిల్లలకు చాక్లెట్లు స్వీట్లు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి,గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్ట పగలే ఇల్లు గుల్ల చేసిన దొంగలు

### ఆరు లక్షల రూపాయలు ఇరవై ఐదు తులాల బంగారం మాయం

పర్వతగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన ఆదోండ సాయిలు పని నిమిత్తం సోదరుడితో కలిసి నర్సంపేట మండలం అశోక్ నగర్ కు వెళ్లగా కుటుంబ సభ్యులు స్థానికంగా ఓసారి ఫంక్షన్ కి వెళ్లారు. ఇది అదునుగా భావించిన దొంగలు ఇల్లును గుల్ల చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. 6 లక్షల రూపాయల నగదు 25 తులాల బంగారం దొంగలు దొంగిలించినట్లు తెలిపాడు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ రాజగోపాల్ వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఫిర్యాదు దారుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

గణపురం ప్రజాజ్యోతి నవంబర్14



గణపురం. మండల కేంద్రం లోని శ్రీ నారాయణ హై స్కూల్‌లో బాలల దినోత్సవం, స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.6వ నుండి 10వ తరగతి విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ నాయకత్వ ప్రతిభను ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు, పాటలు,స్కిట్లు ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నాగనాబోయిన రవి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆత్మవిశ్వాసం బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.డైరెక్టర్ శ్రీ పోతుగంటి శశిధర చారి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత వ్యక్తిత్వ వికాసానికి ఈ వేడుకలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న చారి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలీల వన సమారాధన వేడుకలను విజయవంతం చేయండి

### - పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు



వరంగల్ సిటీ, నవంబర్ 14(ప్రజాజ్యోతి):
నగరంలోని చింతల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద గల ఖిలా వరంగల్ వాకింగ్ మైదానంలో ఆదివారం నిర్వహించే కార్తీకమాస పద్మశాలి వనభోజన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వరంగల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు బేతి అశోక్ బాబు కోరారు. శనివారం నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి పద్మశాలిల అనుభవచనాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం గణపతి, శివ పూజ కార్యక్రమం, మార్కండేయుని పఠనం, ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమం ముగించుకొని పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్య అతిథులతో ప్రసంగాలు అతిథుల సన్మాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కావున పద్మశాలి కుల బాంధవులు, డాక్టర్స్, ప్రొఫెసర్లు, లాయర్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వ్యాపారస్తులు, చేనేత కార్మికులు, చేనేత సంఘాలు సకుటుంబ సమేతంగా జిల్లా నలుమూలల నుంచి వేలాది మందిగా తరలి రావాలని పద్మశాలీల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, జిల్లా కో ఆర్డినేటర్ వద్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, పట్టణ అధ్యక్షులు డి ఎస్ మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, సంఘ నాయకులు వంగరి సూర్యనారాయణ, నందాల చందర్ బాబు, బైరి శ్యామ్, మార్గం యెల్లయ్య, బాసాని శ్రీనివాస్, పాల్గొన్నారు.

# చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలి

## విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలి

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)బీ**
చదువే ధ్యేయంగా ధైర్యంగా ముందుకు సాగాలని,విద్యార్థి దశలో చదువు ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్ట మైన లక్ష్యంతో ముందుకు సాగితేనే బలమైన భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా దిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకరను తన ఛాంబర్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ లో ఇంటర్వ్యూ నిర్వహించి అభిరుచులు,రోల్ మోడల్‌పై విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ముఖాముఖి నిర్వహించారు.బాలలదినోత్సవం ప్రాముఖ్యతపై చిన్న రోల్ ప్లే కూడా చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.దిశా ఫౌండేషన్ భాగస్వామ్యంతో జిల్లాలోని 72 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో



ఇంగ్లిష్ చదవడం నేర్చుకునే ప్రోగ్రాం అమలవు తుందని అన్నారు.తద్వారా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్, ములుగు,బంజరుపల్లి పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు అరుణ్ కుమార్,దిశ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎండి ముబీన్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కాపర్ వైర్లు మాయం

**తరిగోప్పుల నవంబర్ 14 ప్రజాజ్యోతి:**
నర్సాపూర్ గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయానికి ఉపయోగించే ట్రాన్స్ఫార్మర్‌ను విప్పి, లోపల ఉన్న కాపర్ వైర్లు దొంగిలించిన ఘటన చోటుచేసుకుంది. ఈ ట్రాన్స్ఫార్మర్లు రైతులు మేక రాజయ్య, ఇరుమల ఐలామ్, ఇరుమల ఎల్లయ్య, ఇరుమల రాములు భూములకు సంబంధిస్తాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం 5



గంటల సమయంలో పొలాలకు వెళ్లి మోటరు ఆన్ చేయడానికి ప్రయత్నించగా, అక్కడ ఉన్న రెండు బ్యాక్ టు బ్యాక్ ట్రాన్స్ఫార్మర్లలో ఒకదాన్ని పూర్తిగా విప్పి, లోపలి కాపర్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ ఘటనతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామ పరిసరాల్లో ఇలాంటి దొంగతనాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ, దొంగలను పట్టుకొని చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను కోరారు.

# మాతృశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీజ్

**కొడకండ్ల నవంబర్ 14 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల మండల కేంద్రంలోని మాతృశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు శుక్రవారం సీజ్ చేశారు. మెడికల్ ప్రాక్టీస్ కి లైసెన్సు లేకుండా ప్రాక్టీస్ చేస్తున్నందున తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఉత్తరుల మేరకు సీజ్ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కమల్, మెడికల్ ఆఫీసర్ హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విషయం తెలుసుకున్న గ్రామస్తులు మండల కేంద్రంలో ప్రజలకు అత్యవసర సమయంలో అందుబాటులో ఉంటూ సేవలు



అందిస్తున్న ఆర్ఎంపి వైద్యునికి చెందిన మాతృశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీజ్ చేయటం పట్ల గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి



**ఖానాపూర్/ నవంబర్ 14(ప్రజా జ్యోతి)**
ఖానాపూర్ మండలం మంగళ వారి పేట లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు పెనుక మనోజ్ నూతన ఇంటి నిర్మాణానికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖ మూరి హరి బాబు మంజూరు పత్రం అందజేసి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో నిరుపేదలకు గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. సొంత ఇంటి కోసం కలగన్న పేదలకు నిరాశ మిగిలిందన్నారు. బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో నేడు ప్రతి పేదవారు సొంతింటి కల సాకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్టీ కోటాలో మంజూరైన లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లను నిబంధనల మేరకు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, నాయకులు వీరమనేని సాగర్ రావు, పూల్ సింగ్, నవీన్, లింగయ్య, నాగరాజు, కుమార్, మల్లేష్, ఉప్పలయ్య, నరసయ్య, బాబు తదితరులున్నారు.

# ఘనంగా ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో బాలల దినోత్సవం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్14**



గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ కాంపిటీషన్ స్పీచ్ ఎస్సే రైటింగ్ సాంగ్స్ డాన్స్ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్లకృష్ణ గౌడ్ మాట్లాడుతూ చాచా నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. పట్టుదలతో చదివితే మనం అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చవచ్చని అలాంటి శక్తి మీలో ఉందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పబ్బా శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్‌ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీహార్‌లో ఎన్డీఏ గెలుపుతో శంభునిపేటలో సంబరాలు

**వరంగల్ సిటీ, నవంబర్ 14(ప్రజాజ్యోతి):**



బీహార్‌లో భారతీయ జనతా పార్టీ కూటమి ఘన విజయం సాధించడంతో నగరంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు శుక్రవారం నగరంలోని శంభునిపేట జంక్షన్ లో బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి పార్టీ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని బీహార్ ప్రజలు నిరూపించారని కర్నె రవీందర్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్ల అనిల్ కుమార్, బోరిగం నాగరాజ్, కర్నే వాసుదేవ్, బోయిని రాజు, ఈగ రవి, సుదర్శన్, జనార్దన్, బిక్షపతి, సాంబరాజు, గందె గోపి మరియు బిజెపి అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలు నిర్వహించిన ములుగు లయన్స్ క్లబ్




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా ములుగు మండలంలోని మోడల్ హై స్కూల్ లో ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వ్యాస రాసిన పోటీలో విజేతలైన వారికి మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దేవిక మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణపై మోడల్ స్కూల్ విద్యార్థినీవిద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికిఅవగాహన కల్పించి,విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు మెమెంటోలు ప్రశంసపత్రాలు అందజేసిన ములుగు లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..స్కూల్ విద్యార్థినీవిద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. చిల్డ్రన్స్ దే సందర్భంగా విద్యార్థులందరికీ లయన్స్ క్లబ్ సభ్యులు చిల్డ్రన్స్ దే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చించు రమేష్,ఫస్ట్ ప్రెసిడెంట్ మేరుగు రమేష్,మోడల్ స్కూల్ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 19న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే మహాధర్నాను విజయవంతం చేయండి

**చెన్నారావుపేట నవంబర్ 14 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్గొండ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 19న హైదరాబాద్ ఇంద్ర పార్క్ వద్ద ఎంసీపీఐ యు పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎం సిపిఐ(యు) పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను




రమేష్ మాట్లాడుతూ ఆనాడు నల్గొండ జిల్లాలో సాగునీరు త్రాగునీరు సమస్య జటిలంగా ఉందని ప్రజలు నిత్యం కరువుతో ఆకలి చావులతో అల్లాడుతున్న తుంగతుర్తి సూర్యాపేట కోదాడ ప్రాంతాలతో పాటు ఖమ్మం వరంగల్ జిల్లాలో ఎగువ ప్రాంతాలకు శ్రీరాంసాగర్ రెండవ దశ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో 1996 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించి అట్టి పనులు పూర్తి చేసేందుకు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ బి.ఎన్.రెడ్డి పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశకు నామకరణం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల సూర్యపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరం చేస్తానని ఆయన సంతాప సభలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఆయనే స్వయంగా ఈ జిల్లాకు రైతాంగం పేద ప్రజల కోసం అనేక పోరాటాలు చేసిన బి.ఎన్.రెడ్డి పేరును పెట్టాలని చెప్పాడని అది మరిచిపోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలని అనడం సరైంది కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున పరిశీలించి బి.యన్ రెడ్డి పేరును చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ఆయన పోరాటం ఎప్పటికీ గుర్తుండే విధంగా ఆయన పేరును సూర్యపేట జిల్లాకు మరియు శ్రీరాంసాగర్ రెండవ దశ కాల్వకు నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**దళితుల ఆర్థిక సామాజిక సాధికారత కోసం ఉద్యమం కొనసాగాలి**

**ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ**

**మండల కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ**

**ఎల్కతుర్తి నవంబర్ 14 (ప్రజాజ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దళితుల హక్కులు రాజ్యాంగ పరిరక్షణ సామాజిక న్యాయం సాధనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ, దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు హక్కుల ఆననాన్ని నిర్మూలించడానికి ప్రతి గ్రామంలోనూ అవగాహన సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చూపిన మార్గమే సమానత్వ సమాజానికి దారి చూపుతోందని పేర్కొన్నారు. సమాజంలో మన వర్గాల అభివృద్ధి కోసం చేసిన రాజ్యాంగ పరిరక్షణ లను కాపాడుకోవాలి అని దళితులపై జరుగుతున్న దాడులు హక్కుల ఉల్లంఘన పై ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి చేయాలని సమాజం విద్య ఆర్థిక రంగాలలో ముందుకెళ్లాలంటే యువత చైతన్యంతో ముందుకు రావాలి హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితుల్లో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండించారు దళితుల సమాజం ఐక్యంగా ఉంటే ఏ అన్యాయం జరిగిన ఎదుర్కొనే శక్తి



ఉంటుందని తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడికి నిరసనను తెలుపుటకు ఈనెల 17వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కార్తీక్ మాదిగ, చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, గంగారపు రాజు మాదిగ, శనిగరపు వంశీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బిజెపి శ్రేణుల సంబరాలు

**బీహార్ ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుబి**

**జమ్మికుంట, నవంబర్14( ప్రజాజ్యోతి ):** బీహార్ ఎన్నికల ఫలితాలలో బిజెపి కూటమి 206 సీట్లు సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు.. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ దొంగ ఓట్లు అంటూ తప్పుడు ఆరోపణలతో ప్రచారం నిర్వహించిన బీహార్ ప్రజలు బీజేపీ కి అధికారం కట్టబెట్టారని అన్నారు.. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవిందర్, పల్లపు రవి,



దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకోటి గణేష్, తూడి రవించందర్ రెడ్డి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, శనిగరపు రవి, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుప రాణి, ఎదులపురం అశోక్ చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భేటీ



**వేములవాడ, నవంబర్ 14, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంపై రేవంత్ రెడ్డికిశుభాకాంక్షలు తెలిపి, సంతోషాన్ని పంచుకున్నారు.

# సుల్తానాబాద్‌లో విజయోత్సవ సందడి

**– కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం**

**సుల్తానాబాద్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో సుల్తానాబాద్ పట్టణం విజయోత్సాహంతో మార్మోగింది. శుక్రవారం సాయంత్రం పట్టణ



కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకొని విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూనవీన్ యాదవ్‌కు లభించిన ఈ భారీ మెజార్టీ ప్రజల తీర్పు ఎంత స్పష్టంగా ఉందో చూపిస్తుంది. అభివృద్ధి నిష్పక్షపాత పాలన కోరే ఓటర్లు కాంగ్రెస్‌కు స్పందనగా ఈ విజయాన్ని అందించారు. అని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం. ప్రజల మద్దతు ఇప్పటికే స్పష్టమైంది. ఈ ఉప ఎన్నిక ఫలితం భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు దిశానిర్దేశం చేస్తున్నది. తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో భాగంగా స్వీట్లు పంపిణీ చేస్తూ, టపాకాయలు పేల్చి విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినపల ప్రకాష్ రావు పార్టీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ గాజుల రాజమల్లు మండల అధ్యక్షుడు చిలుక సతీష్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ దామోదర్ రావు పన్నాల రాములు పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్ అమీర్ శెట్టి తిరుపతి సాయిరి మహేందర్ ఉస్తం గణేష్ మండల రమేష్ అన్నమనేని కొండలరావు వర్దినేని సాగర్ రావు వలస నీలయ్య చింతల రాజు రఫీక్ గోస్కుల సదయ్య ఫారుక్ తొర్రి కొండ ప్రభాకర్ మింగని శ్రీనివాస్ అమీర్ శెట్టి రాజలింగం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజన్ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్,నవంబర్ 14,ప్రజాజ్యోతి:** కరీంనగర్ విజన్ హై స్కూల్ లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన భారతదేశంలోని వివిధ రాష్ట్రాల యొక్క వేషధారణ ఎంతగానో ఆ కట్టుకుంది. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ మన భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చిల్డ్రన్స్ డే ను జరుపుకోవడం జరుగుతుందన్నారు,నెహ్రూ గొప్పతనాన్ని, వారికి పిల్లల పట్ల ఉన్న ప్రేమను పిల్లలకు వివరిస్తూ. విద్యార్థిని విద్యార్థులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పాఠశాలడైరెక్టర్‌సందవేణివెంకట్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయునిఉపాధ్యాయుల ు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**కన్నాయిగూడెం నవంబర్ 14(ప్రజాజ్యోతి)**
ములుగు జిల్లా కన్నయ్య గూడెం మండలం ముప్పనపల్లి గ్రామం లో జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలు మండలం లో భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనందరం బాలల దినోత్సవం జరుపుకుంటామని ఆయన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మరియు ప్రముఖ రాజకీయ నాయకుడు అతను భారతదేశంలోని పిల్లలతో చాలా సన్నిహితంగా సంబంధాన్ని పంచుకున్నాడు పిల్లలు కూడా ఇష్టపడి చాచా నెహ్రు అని పిలిచేవారు జోహార్ లాల్ నెహ్రూ తన జీవితం పిల్లలను వారి కుల మతం మతం సంస్కృతం అని భేదం లేకుండా అభిమానించేవారు మరియు ప్రేమించేవారు పిల్లలపై దేశ భవిష్యత్తు అని అందుకే వారిని తీర్చిదిద్దాలని బాగా చదివించాలని అభిప్రాయపడ్డారు. పిల్లల పట్ల ఆయన చూసిన ప్రత్యేక చొరవే మనకు ఈరోజు బాలల దినోత్సవం జరుపుకుంటాము ఆర్థికంగా పేద మరియు వెనుకబడిన తరగతుల చెందిన పిల్లల సంక్షేమ గురించి అవగాహన కల్పించడానికి ఈరోజు జరుపుకుంటారు అలాంటి పిల్లలను ఇలాంటి పిల్లలను ముందుకు తీసుకురావడానికి పిల్లలపై ఉన్న ప్రత్యేక అభిమానంతో ఈ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం ం నేటి బాలలే రేపటి పౌరులు అని జవహర్లాల్ నెహ్రూ ముందుగానే గుర్తించారు. ఈ కార్యక్రమంలో దుర్గం. రాజకుమార్ బి ఆర్ యస్ విములుగు జిల్లా నాయకులు,జాడి సాయి %ం%.మహేందర్,%ు%. భగవాన్, రాజు, స్కూల్ స్టాప్ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**వెంకటాపురం,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని



అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు జరుగి ప్రతి ఒక్కరికి చేరువవుతున్నాయి కనుకనే జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,యూత్ అధ్యక్షులు సాయి కృష్ణ,శ్రీరాముల రమేష్,పిల్లాడి శెట్టి మురళి,దర్రా రవి,కిరణ్,సాగర్,పార్టీ సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు,మద్దుకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై సమన్వయ సమావేశం

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 14)**
మండలకేంద్రంలోని రైతు వేదిక కర్యాలయంలో ఏ ఓ సురేందర్ రెడ్డి, తహసీల్దార్ సునీత,ఎస్సై అశోక్,పిఏసిఎస్ సీఈఓ సాగర్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు,వరి కోత యజమానులకు ధాన్యం కోత, కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శుక్రవారం మండలస్థాయిలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు నీడ సౌకర్యం,ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వరి కోత సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలని, మెషిన్ అర్ పిఎం 19 లేదా 20 ఉండాలన్నారు.గేర్ పొసిషన్ %దీ% నుండి %ూ% కు ఉండే విధంగా వరి కోతలు చేయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, కావున వరి కోత యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని



సూచించారు. గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 రూపాయలు, కామన్ రకం 2369 రూపాయలు, సన్న ధాన్యంకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతులు తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోత్స్న, భవాని, శ్రీకాంత్, అభినయ్, నూతన్ ప్రసాద్, పిఏసిఎస్ ఇంచార్జీలు,హార్వెస్టర్ యజమానులు,రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 14)**

మొగులపల్లి పోలీస్ స్టేషన్లో గత నాలుగు సంవత్సరాలుగా రైటర్ గా విధులు నిర్వహించిన మోహన్,మహిళా కానిస్టేబుల్ భవాని బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్,స్థానిక ఎస్సై అశోక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సి ఐ, ఎస్సై మాట్లాడారు. కానిస్టేబుల్ మోహన్ వరంగల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ కు, మహిళా కానిస్టేబుల్ భవాని టేకుమట్ల పోలీస్ స్టేషన్ కి బదిలీపై వెళ్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పోలీస్ స్టేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తించారని వారి సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్టస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జఫర్గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 13**



గత నెల ఈ నెల 11వ తారీఖున హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట సమీపం లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా (హనుమ కొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, జనగామ) యి ఎస్ జీ ఫ్ అండర్/17ఇయర్స్ మరియు అండర్ 14 ఇయర్స్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జఫర్ గడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు టి. విజయ్ మంచి ప్రతిభ కనబరిచి, లిరాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సెలెక్ట్ అయ్యారని జఫర్గడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ తెలిపారు. జిల్లా స్థాయిలో టి విజయ్ 1500 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించారు ఈనెల 15 16 తేదీలలోహైదరాబాద్ లోని జింఖానా స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల ఎంపిక పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ మరియు పిఈటిలు బి రాజుఏ శ్రీనాథ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులు అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**పర్వతగిరి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి)**



వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్, రావూరు గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని కాంటాలు పెట్టి వెనువెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి, తహశీల్దార్ వెంకటస్వామి, ఏపీఎం రాజీరు, సీసీలు సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ నూతన మండల కమిటీ ఎన్నిక



**వెంకటాపురం,నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**
ఆదివాసి హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ)మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలో జిల్లా సహాయ కార్యదర్శి కుచ్చింటి చిరంజీవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బాక శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండల,జిల్లా ముఖ్య నాయకుల సమక్షంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం అధ్యక్షుడిగా కనితి వెంకటకృష్ణ,ఉపాధ్యక్షులుగా కుచ్చింటి చంద్రరావు, సున్నం సీతారాం,బాడిషా రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సున్నం నాగేంద్రబాబు,సహాయ కార్యదర్శులుగా తాటి దనకర్,సున్నం రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నూతనంగా ఎన్నికైన మండల కమిటీని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆదివాసి హక్కుల పరిరక్షణ,భూ హక్కులు,అటవీ హక్కులు విద్యా అవకాశాల సాధన కోసం బలంగా పనిచేయాలని,నూతనంగా ఎన్నుకోబడ్డ కమిటీ బాధ్యతగా పనిచేసే ఆదివాసీల హక్కుల సాధనలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చందా మహేష్,ఉపాధ్యక్షులు సిద్ధమైన సర్వేశ్వరరావు,మండల నాయకులు, మహిళా ప్రతినిధులు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాలపై ఆరోపణలు సరైంది కాదు

## ఆదివాసీ సంఘాల జేపీసీ ములుగు జిల్లా చైర్మన్ దబ్బకట్ల.సుమన్



**ఏటూర్ నాగారం నవంబర్ 14 ప్రజా జ్యోతి**

ఆదివాసీ సంఘాలపై ఆరోపణలు సరైంది కాదునీ ఆదివాసీ సంఘాల జేపీసీ ములుగు జిల్లా చైర్మన్ దబ్బకట్ల.సుమన్ అన్నారు. మండల కేంద్రంలో తుడుందెబ్బ తాడ్వాయి మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశంలో ఆదివాసీ సంఘాల జేపీసీ చైర్మన్ దబ్బకట్ల.సుమన్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర సమ్మక్క-సారాలమ్మ మేడారం జాతరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు మూలాలు 3వ గొట్టు నుండి 7వ గొట్టు వరకు 1000 సంవత్సరాలైన చెడిపోకుంట ఉండాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంటే ప్రభుత్వన్నీ విమర్శించచే ప్రధాన అంశంగా పెట్టుకొని కొందరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని విమర్శలు చేయడం అదికూడా ఆదివాసీ నాయకులు మేడారం గుడి అభివృద్ధి మీద విమర్శించటం చాలా బాధాకరమని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ నాయకులు మేడారం ఎడారిగా మారుతుంది అని అనటం సరైనది కాదని ఆదివాసీ సంఘాల నాయకులు ఖండిస్తే ఆదివాసీ నాయకులు సంఘాలు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయాయని ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నాయని తాడ్వాయి మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ ల ఫోరమ్ నాయకులు అనటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.ఆదివాసీ సంఘాలు బూర్జువా రాజకీయ పార్టీలకు ఏనాడు కూడా వంతపాడవని ఎట్టి సందర్భంలో కూడా రాజకీయ పార్టీలకు కొమ్ముకాయవని అన్నారు. రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్న , పార్టీలు ఏవైనకవచ్చు ఆదివాసీల అభివృద్ధికి పాల్పడితే దాన్ని స్వాగతిస్తామని మేడారం గుడి నిర్మాణం విషయంలో ఏరాజకీయ పార్టీలైన విమర్శలు చేస్తే చూస్తూ ఉరుకోబోమని గుడి నిర్మాణం మొత్తం కూడా పూజారులు ఆదివాసీ సంఘాల నిర్ణయం మేరకే ప్రభుత్వం చేస్తున్నదని దీన్ని ప్రతి ఆదివాసీ నాయకులు రాజకీయ పార్టీల నాయకులు గుర్తించుకోవలని సూచించారు. మేడారం జాతర సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి విషయంలో పలు కాంట్రాక్టర్లు పనులలో జాప్యం చేసిన నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం లోపించిన ఉరుకోబోమని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి క్షణం పర్యవేక్షణ చేస్తామని అన్నారు.మేడారం జాతర సందర్భంగా తలనీలాలు, కొబ్బరి,బెల్లం,లిక్కర్, కోళ్ల ,,తైబజార్ కేవలం ఆదివాసీ సంఘాలకు మాత్రమే ఇవ్వాలని గతంలో ఈషాపుల మీద ప్రభుత్వంతో కొట్లాడి తీసుకొచ్చారని గుర్తు చేశారు. గతం నుండి ప్రభుత్వాలు మేడారం జాతర సమయంలో నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ కేవలం జాతర నిర్వహణ కోసమే అన్నట్టు ఉత్సవకమిటీలు వేసి చేతులు దులుపుకుంటున్నారని ఇప్పుడు జరగబోయే మేడారం జాతర సందర్భంగానైనా మేడారం జాతరకు ట్రస్ట్ బోర్డ్ కమిటీ వెంటనే ఆదివాసీలతో మాత్రమే వేయాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముద్దబోయిన. రవి,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి.గణేష్,తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు పాయం.కోటేశ్వరరావు, ములుగు జిల్లా మహిళ జాక్ చైర్మన్ చేలా.శమంతకమణి, మాల్కం. రాధిక,తుడుందెబ్బ ములుగు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పుల. జగన్నదరవు,అలుగుబెల్లి. పూర్ణ,బంగారి.శ్రీధర్,దబ్బకట్ల. దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# గూడెం ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



**ఏటూరు నాగారం నవంబర్ 14 ప్రజా జ్యోతి**

గుత్తి కోయ గూడెం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కు కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటపట రఘు అన్నారు. శనివారం మండలంలోని శివాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురం గుత్తికోయగూడెంలో వేకు లక్ష్మయ్య ఇటీవల మరణించగా అతనికి 50 కేజీల బియ్యం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. గూడెం వారితో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఉండబడిన సమస్యల గురించి తెలుసుకొని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో ఉండబడిన రోడ్లను పరిశీలించడం జరిగింది. మీ సమస్యలన్నిటిని మంత్రి సీతక్క దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. గోగుపెల్లి నుండి లింగాపూర్ వరకు జీడివాగు నుండి గోగుపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు కాగా ఫారెస్ట్ అధికారులు పర్మిషన్ ఇవ్వక పోవడం తో రోడ్లు ఆగిపోయినయని అన్నారు.ఇప్పుడు శివాపురం, గోగుపెల్లి లో ఇంటర్నల్ సిసి రోడ్డు మంజూరు చేసినందుకు సీతక్క కి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. చిటమట రఘు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమాలు ఫ్రీ బస్సు,ఆరోగ్య శ్రీ,ఉచిత కరెంటు,500 గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ,వరి క్వింటాకు 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఎస్ సీ.వర్గీకరణ,మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు,మహిళలకు ఉచిత బస్సులు,ఇందిరా మహిళా కాంటీన్లు,సోలార్ విద్యుత్ యూనిట్లు,హైడ్రా, చెరువులు సుందరికరణ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్,30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్,2లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు, 82 వేల ఉద్యోగ ఉపాధి కల్పన,ఫ్యూచర్ సిటీ,సాగు నీరు,త్రాగు నీరు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలంగాణ అని కొనియాడారు.ఇది కదా కాంగ్రెస్ ప్రజ పాలన యొక్క పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్,మాజీ సర్పంచ్ చేల వినయ్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంపల శివకుమార్.కల్తీ యాదగిరి,దుబ్బాక రాకేష్ రెడ్డి,సుంకరి సుధాకర్,ఈసం లక్ష్మణ్,ఈసం మహేష్మత్తుల రాజు సేమ్యా. బద్రి వేకు రమేష్ కొనయ్య జోగయ్య. దేవయ్య జెబ్బ రాము తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీమణి మృతి

### నివాళులు అర్పించిన నాయకులు

**ఏటూరునాగారం నవంబర్ 14ప్రజా జ్యోతి**



మండలంలోని చిన్నబోయినపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుందర్ సింగ్ సతీమణి రాణి భాయి మృతి చెందగా ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి మండల అధ్యక్షుడు చిటమట రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. అధైర్య పడవద్దు తమ కుటుంబానికి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్,మాజీ సర్పంచ్ చేల వినయ్, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, గంపల శివకుమార్.కుంభం రాజేష్,యూత్ నాయకుడు ఠాగూర్,నీలం శ్రీనివాస్,కల్తీ యాదగిరి,దుబ్బాక రాకేష్, యాఖుబీ తదితరులు పాల్గొన్నారు.

## మంద వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేత

**రాయపర్తి, నవంబర్ 14, ప్రజాజ్యోతి**



రాయపర్తి మండలం లోని వెంకటేశ్వర పల్లి లో ఇటీవల మృతి చెందిన మంద వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం మరియు 2 లీ. ఆయిల్ క్యాన్ ను వెంకటేశ్వర యూత్ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నకిరెడ్డి ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో వెంకటేశ్వరపల్లి యూత్ ముందుంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో,మంద రాజు, కొనుకటి మహేందర్,ఏసిరెడ్డి. అనిల్,గూబ. అశోక్,గూబ. రామ్మూర్తి, కొనుకటి. శరత్ తదితరులు పాల్గొన్నారు.

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

**రాయపర్తి, నవంబర్ 14, ప్రజాజ్యోతి**



మాజీ భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ (చాచా నె హ్రూ) జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శు క్రవారం బాలల దినోత్సవం సందర్భంగా వివిధ వేషాధారణలో విద్యార్థులు (ఫ్యాన్సీ డ్రెస్ )వేడుకల లో పాల్గొని సభికులను ఆనంద పరిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి. రవి చందర్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ 1889వ సంవత్సరం నవంబర్ 14వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ లో జన్మించారు.ఆయన తండ్రి మోతిలాల్ నెహ్రూ తల్లి స్వరూపారాణి జవహర్లాల్ నెహ్రూ భారత దేశ మొదటి ప్రధానమంత్రి మరియు స్వతంత్రసమరయోధుడు నెహ్రు కి పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆరోజును మనం బాలల దినోత్సవం గా జరుపుకుంటామని చెప్పారు.అదేవిధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను వివిధ దుస్తులతో వేషాదరణ పోటీల్లో పాల్గొనేలా ఉత్తేజపరిచారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిహాన్విక- కేరళ కుట్టిగా, స్నేహిల్- పోలీస్ గా స్మితిక సోది అమ్మాయిగా, రియాన్సిక- డాక్టర్ గా, మనుశ్రీ -భారత దేశ అమ్మాయిగా, ముస్కాన్ -ఫ్యాన్సీ అమ్మాయిగా, రీష్మా -టీచరుగా ,శ్రీ విజ్ఞ -నెహ్రూగ , హమీద్ పాషా-అంబేద్కర్ గా, సిద్ధార్థ , వేదాన్ష్, వర్షిత్ ,ఆర్మీ పోలీస్ ,ఆఫీస్ పాషా-నెహ్రూగా, నవ్యశ్రీ, ఆశ్రిత ,నిధి, దీక్షిత -భరతమాతగా , యష్వర్ధన-రాని రుద్రమదేవిగా, వెంకటేష్ -రైతుగా, దేవాంష్ స్పైడర్ మాన్ గా, సుశాంత్- భీముడిగా, వర్షిత సోది అమ్మాయిగా, త్రిపురేశ్వరి రుద్రమదేవిగా, అనుప్రియ, తేజశ్రీ, రిషిక -గోపికలుగా ,నీష్మాతభుసం-దేవకన్యగా, నవ్య శ్రీ -దుర్గా మాతగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిచందర్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఉపాధ్యాయులు సబిత ,భాగ్యలక్ష్మి ,స్వాతి ,జ్యోతి, శ్వేత, స్వర్ణలత, స్రవంతి, రవళి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం



**ఏటూర్ నాగారం నవంబర్ 14 ప్రజాజ్యోతి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఏటూర్ నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న. మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో శనివారం కేక్ కట్ చేసి,బాణాసంచాలు పేల్చి ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారూ ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు మాట్లాడుతూ బిఆర్ఎస్ దోపిడి సొమ్ముతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా తప్పుడు ప్రచారం చేశారు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ఓటర్లకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు. తెలిపారు. ఇది చారిత్రాత్మక విజయం. చరిత్ర గుర్తుపెట్టుకునే గెలుపు ఇది. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని, అనంతమైన అబద్దాలకు ప్రజలు చెప్పిన గుణపాఠం ఇది రెండేళ్ల ప్రజా పాలనకు, రేవంత్ రెడ్డి పరిపాలనను లభించిన ఆమోదం. ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఈ విజయం.కాంగ్రెస్ పాలనకు తిరుగు లేదని నిరూపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల దేవేందర్. వసంత శ్రీనివాస్. చెన్నూరి బాలరాజు. వావిలాల నరసింహారావు. గంపల శివకుమార్. రంజిత్. గద్దల నవీన్. ఖలీల్ ఖాన్ . వావిలాల చిన్న ఎల్లయ్య.గీకురు భాగ్య.కర్ల అరుణ. రాధిక. ఉదయ. లక్కీ. తరుణ్. పడిదల హనుమంతు. వంగపండ్ల రవి. ముక్కెర లాలయ్య. గౌస్. రమేష్.పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### నవంబర్ 27న జనగామలో జరిగే హమాలీ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### ఆల్ హమాలీ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 13**

జనగామ: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు భవనంలో ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా 2వ మహాసభ జరిగింది. మహాసభ ప్రారంభం సందర్భంగా సీఐటీయూ జేండాను సీనియర్ నాయకులు అపరాధపు రాజు ఆవిష్కరించారు. మహాసభకు చిట్యాల సోమన్న బైరగోని బైరగోని బాల్ రాజు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలో అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన వంగూర్ రాములు ప్రసంగిస్తూ అన్ని రకాల సరుకుల ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలీ కార్మికుల శ్రమను పాలకులే దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కేంద్రం ఈ శ్రమ్ కార్డులు ఇచ్చి విధి విధానాలపై అవగాహన కల్పించచక పోవడం వలన ప్రయోజనం లేకుండా పోతుందని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యల సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు జిల్లాలోని రఘునాథపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో పనిచేస్తూ గుండెపోటుతో మరణించిన



హామాలి కార్మికుడు మామిడాల ఆగులు కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 27న జనగామ పట్టణంలో జరిగే ఆల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు ఈ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి 500 మంది హామాలి కార్మిక నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు ఈ మహాసభల జయప్రదానికి జిల్లాలోని హమాలి కార్మిక సోదరులు శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు ఈ మహాసభలో మూడు సంవత్సరాల ఉద్యమ పోరాటాల నిర్మాణానికి సంబంధించిన రిపోర్టును హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రవేశపెట్టారు ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి యూనియన్ జిల్లా నేతలు అన్నెబోయిన రాజు పొదల నాగరాజు కోడెపాక యాకయ్య బోరెల్లి సోమయ్య మద్దూరు యాదగిరి కొంగరి నరసయ్య పెంటయ్య కుల్ల రామచందర్ పెండ్లి భాస్కర్ వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## కొత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా 14 నవంబర్ వేడుకలు

**రాయపర్తి నవంబర్ 14 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తూరు లో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగానిర్వహించినటువంటి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమము శుక్రవారం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసభరిత వాతావరణం లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉపాధ్యాయినీఉపాధ్యాయులుగాఎంతో హుందాగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులుగా కే వినయ్ కుమార్ ,డిఇఓగా జి .అన్వేష, ఎంఈఓ గా జి తేజస్వి , వ్యవహరించారు .మిగతా విద్యార్థిని విద్యార్థులు తరగతి గదిలో ప్రయోగాలు ఐఎఫ్పిల పైన పాఠ్యాంశ బోధనతో కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అనూహ్యస్పందన లభించింది.



## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు

**ఏటూర్ నాగారం నవంబర్ 14 ప్రజా జ్యోతి**



జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు మండలంలో ఆయా పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ ఏటూరునాగారం పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రు పుట్టినరోజు సందర్బంగా పాఠశాల లో మాడె. అరుణ స్పెషల్ ఆఫీసర్ అధ్యాపక బృందం ఉపాధ్యాయులు పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు నృత్యం చిత్ర లేఖనం, డ్రాయింగ్, ఫిరమిడ్స్, రంగోలి, స్పీచ్ పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ వేడుకలు

### గోడ పత్రిక ఆవిష్కరణంచిన జిల్లా అధ్యక్షులు

**దుగ్గొండి నవంబర్ 14 ప్రజా జ్యోతి**



తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజు గారి ఆదేశాలతో, వరంగల్ జిల్లా అధ్యక్షులు, పొన్నం మొగిలి ముదిరాజు గారి ఆధ్వర్యంలో, వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబాయి కేంద్రంలో, జిల్లా ముదిరాజ్, మహాసభ ఏర్పాటు చేసి, నవంబర్ 21న, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం, ప్రతి గ్రామంలో ప్రతి మండల కేంద్రంలో, జిల్లా కేంద్రాలలో, జెండా ఎగురు వేయవలెనని, మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని,వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పిలుపునివ్వడమైనది, ఇట్టి సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు, పొన్న మొగిలి ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య ముదిరాజ్ చీఫ్ ప్రమోటర్ మత్స్యశాఖ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ గుంటుక,సోమయ్య ముదిరాజ్ మాజీ మార్కెట్ చైర్మన్ నీరటి సదానందం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్రబోయిన సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు సంగినేని భీమ్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల కోటి, జిల్లా డైరెక్టర్ అల్లాడి నర్సయ్య, జిల్లా డైరెక్టర్ పల్లె రమేష్,దుగ్గొండి మండల అధ్యక్షులు తోట సాంబయ్య, నెక్కొండ మండల అధ్యక్షులు రావుల రాజు పర్వతగిరి, మండల అధ్యక్షులు పిట్టల భాస్కర్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు దామ సాంబయ్య నల్లబెల్లి మండల అధ్యక్షులు సార రాములు ముత్యాల స్వామి, ఈర్ల,నరేష్, చిలకలపల్లి, నాగరాజు నీరటి రమేష్, పోలబోయిన శ్రీనివాస్, కేశ బోయిన, యాదగిరి తౌటి రవి మంద రాజు, ముత్యాల సాంబమూర్తి, గొర్రె రామకృష్ణ, ఈర్ల నరేష్, దండు రాజు, సోడా సమ్మయ్య, నీరటి సాంబయ్య, గొర్రె రాంబాబు, వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘలా అధ్యక్షులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం రూ.10 వేల విరాళం అందజేత

**దేవరుప్పుల నవంబర్ 14 (ప్రజాజ్యోతి):**



దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వర్రె భాగ్య-సతీష్ కూతురు ఆద్య జన్మదినం సందర్భంగా పాఠశాలకు రూ.10 వేల విరాళం అందించి దాతృత్వం చాటుకున్నారు. విరాళాన్ని పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని వారు కోరారు. పదివేల విరాళాన్ని పాఠశాల కోసం వెచ్చించిన భాగ్య-సతీష్ ను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధి కోసం మరింత విరాళాన్ని అందజేస్తానని వారన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.